ప్రచురణకు స్వీకరించిన పోటీ కథ :

# అగమ్యం

రచన :
రత్నామహీధర్

జీవితంలో మరువలేని స్మృతి కాగితం మీదకు లేపడం చాలా కష్టం. అయినా మనవెట్టిగాని పదాల అర్థాలు మనస్తత్వాన్ని ప్రతిఫలింపచేస్తాయా? అని రాసుకుంటున్న నాకు "ఏమండీ... మిమ్మల్నే.... ఏమిటా పరధ్యానం? రాధ పోయిందట" అన్న మా ఆవిడ మాటలు వినపడ్డాయి. నేను ఆశ్చర్యపడలేదు. అధమం ఒక మనిషి చచ్చిపోయిందన్న విచారమే నాకనపరచ లేదు. ఆశ్చర్యపడుతున్నారా? అవును మరి ఒక మనిషి పోయిందనిచేప్తే విచారించకుండా ఉండేవాడిని మీరేకాదు నా భార్య కూడా ఆశ్చర్యపడ్డది.

"అదేమిటండీ అలా ఉండిపోయేరు? పాపం రాధ పోయిందట వెళ్ళి చూసి రాదా" అంది.

"ఏం చూడమన్నావు సుభద్రా? ఏముందని అక్కడ చూసేందుకు? రాధ పాత్ర ఈ ప్రపంచ రంగంమీద అయిపోయింది. ఆమె వెళ్ళిపోయింది అంతే" అన్నాను సిగరెట్టు వెలిగిస్తూ.

"ఏం మనిషమ్మా ఈయన? ఈ మెట్ట వేదాంత మెందుకండీ యిప్పుడూ? పెందరాళే వెళ్ళొస్తే స్నానం చేసి భోజనం చేద్దురుగాని అమ్మాయి, బాబూ, కాలేజి నుంచొచ్చాక అన్నాలు పెట్టి నేనొస్తాను" అంది.

మా ఆవిడ కెప్పుడూ సంసార తాపత్రయమే తప్ప మరేం అక్కరలేదు. నేనేమన్నా అంటే పెళ్ళిడుకొచ్చిన పిల్లలు వున్న మనకింకేంకావాలీ అని దీర్ఘం తీస్తుంది. తప్పదురా బాబూ అని లేచి తువ్వాలు పైమీద వేసుకొని బయల్దేరాను రాధయింటికి. రాధ యిల్లు అన్నమాట తల్చుకొనేసరికి నాకదోలా అనిపించింది. ఆమెకసలు యిల్లంటూ ఈ ప్రపంచంలో ఉందాని? ఇంతకీ రాధకూ నాకూ ఏం సంబంధం అని అడిగితే ఏం చెప్పాలో తెలియటంలేదు రాధ తల్లీ నేనూ పింతల్లి పెత్తండ్రి పిల్లలం. అంటే రాధ నాకు వేలు విడిచిన మేనగోడలన్నమాట. బంధుత్వం చెప్పాలంటే అంతే. అయితే రాధతో బాంధవ్యం అది పుట్టక పూర్వం నుంచీ ఉంది. నేను యింటర్మీడియట్ చదువుతుండగా రాధ తల్లికి అంటే మా అక్కయ్యకి పెళ్ళయింది. ఏముహూర్తంలో పెళ్ళయిందో కానీ మాబావగారు ఒక్కనాడు కూడా ఆమెని సరిగ్గా చూడలేదు. అత్తమామలకు ఆడపడుచులకూ ఇంటెడి చాకిరికి అంకితమయేది అక్క. సరియైన తిండిలేక మాబాప తన్నే తన్నులు తినలేక చిక్కి శల్యమయిందామె. అలాటి టయిములో పుట్టింది రాధ. ఆమె పుట్టుకకు సంతోషించినవాళ్ళు ఆ యింట్లో ఎవ్వరూలేరు. అప్పుడు నేను అప్పాళ్ళోనే ఎమ్. ఏ చదువుతూ ఉండేవాణ్ణి. అంచేత అప్పుడప్పుడు అక్కను చూడ్డానికి వెళ్ళేవాడిని. ఒకరోజు వాళ్ళింటికి వెళ్ళేసరికి రాధ ఏడుస్తూ కూర్చుంది. అప్పటికి అది మూడేళ్ళది.

"ఏమ్మా రాధా ఏడుస్తున్నావ్" అన్నాను ఎత్తుకుంటూ వయస్సుకు మించిన మాటలు తెలిసితేటలూ దానివి. 'నాన్నాలు కొత్తేలు'

'ఎందుకు కొట్టేరూ' అన్నాను.

'మరే - సీసా పగిలింది. అందుకూ' అంది.

ఇంతలో లోపల్నించి అక్కయ్యొచ్చి 'యిదొకర్తి నా ప్రాణాలు తినేస్తోందిరా మధూ ప్రతీది తీసి చూస్తుంది. ఒద్దే అంటే వినదు. ఇవాళ వాళ్ళ నాన్నగారి సెంటుబాటిల్ తీసింది చెయిజారి కింద పడి పగిలింది. దీని వీపుకూడా పగిలింది' అంది.

నాకు జాలేసింది. తండ్రి కొట్టినందుకు జాలిపడక విసుక్కుంటున్న ఆమె మీద కోపమొచ్చింది. అలా తిప్పి తీసికెళ్ళి చాక్లెట్లు యిచ్చాను. అయిదోఏడొచ్చినా దాన్ని స్కూల్లో వేద్దామన్న ధ్యాసేలేదు మా బావకు. ఆయన నాతో బాగా నే మాట్లాడేవాడు.

ఒకరోజు ఉండపట్టక 'ఏం బావగారూ' మా రాధను స్కూల్లో వెయ్యరా? అన్నాను. 'ఆ - మొద్దుకి చదువెక్కడొస్తుంది. అయినా ఆడదానికి చదువెందుకోయ్. వాళ్ళమ్మలాగే అదీనూ' అన్నాడు.

నా మనస్సు చివుక్కుమని 'అదేమిటి బావా అలా అంటావు. ఎవరి అదృష్ట మెలా ఉందో. పోనీ నీకు ఓపిక లేకపోతే నేను చేరుస్తానుండు" అని ఆ మర్రోజు చేర్పించాను.

* * *

ఆ సంవత్సరం పి. హెచ్. డి. పూర్తి చేసి లెక్చరర్‌గా చేరాను నేను. రాధకి చదువు పూర్తిగా నేనే చెప్పిస్తున్నాననే చెప్పాలి. ప్రతి క్లాసులోని ఫస్టు వచ్చే ఆమె అంటే మాస్టర్లందరికి అభిమానముండేది.

ఒకరోజు నా గదిలో కూర్చుని మర్నాడు చెప్పాల్సిన పాఠం చూసుకొంటున్నాను. ఎక్కిళ్ళు వినపడ్డాయి. తలెత్తి చూద్దును కదా రాధ ఏడుస్తూ నిలపడింది. ఎంతో సేపు ఓదార్చగా ఊరుకొని యిలా అంది. "బళ్ళో అందరమ్మాయిలూ నన్ను ఏడిపిస్తున్నారు "మామయ్యా" అంది ధారాపాతంగా కన్నీళ్లు కారుస్తూ "ఎందుకమ్మా" అన్నాను కారణం తెలియక.

'నాన్నగారూ. మా సైన్సు టీచరమ్మ కలిసి తిరుగుతున్నారట. అందరూ అవిడ నీకేమవుతుంది? మీ నాన్న ఆవిడను

పెళ్ళిచేసుకొంటాడటగా ? అని నన్ను పదే పదే అడుగుతున్నారు. నిన్న నేనొస్తుంటే మా ఇట్టు టీచరమ్మ ఎవరితోనో అదుగో ఆ సైన్సు అమ్మగారి ప్రియుడు లేడూ వాడి కూతురది" అంది. అందరూ నన్ను వింతగా చూస్తున్నారు, ఏమిటి మామయ్యా యిది'' బావురుమంది తొమ్మిదేళ్ళ సుకుమారి రాధ.

ఏం జవాబు చెప్పమన్నారు. తండ్రి వ్యభిచారి అని తెలిసిన కూతురు ఆ తండ్రిని గౌరవించగలదా ? అప్పను ఈ మధ్య మా బావ కొత్తగా వచ్చిన ఆ సైన్సు టీచరింటికి వెళ్తున్నాడని తెలిసింది. ఆవిడకి చిన్నప్పుడే భర్త పోయాడట. పరువు కోసం పెళ్ళిచేసుకోలేదట. మరి ఈపని ఆవిడకి పరువుగాదిగా కనపడింది కాబోలు. అప్పటి కెలాగో నర్ది పంపించాను. కాలాని కెవ్వరూ కళ్ళెం వెయ్యలేరు. మనిషి జీవితంలో మార్పులు అతి త్వరగా జరిగిపోతాయి. సరే నాకు పెళ్ళవడం అదీ జరగడంతోపాటు మా బావ తల్లిదండ్రులు పోవటం ఎప్పుడూ తాగుడూ జూదంతో గడపటం నుంచి ఆస్తి తరగడం జరిగాయి బావకి వయస్సు పెరిగింది కానీ మనసు మాత్రం పెరగలేదు. అసలు మనసు కోతి లాంటిది కాబోలు. ఏది తోస్తే అది చేస్తుంది. బావ ఆ పితంతువుని ఉద్ధరించాలని పూనుకున్నాడట. తిండానికే తిండిలేని తను భార్యా కూతురినేగాక మరొక మనిషి నెలా పోషించడానికి పూనుకున్నాడో ఆశ్చర్యమేసింది నేనూ నా భార్యా ఆ రోజు వాళ్ళింటికెళ్ళాము. అక్కయ్య చెరగు పరుచుకొని వంటింట్లో పడుకొంది. మమ్మల్నిచూసి లేచింది. 'రాధ మీ యింటికొచ్చిందా మధూ' అంది. ఆశ్చర్యపడ్డాను. 'ప్రొద్దున్న వెళ్ళింది. ఇప్పటికీ రాలేదు' అంది. "ఏం ఏమైనా జరిగిందేమిటి" అన్నాను. 'అవును, రాత్రి ఆయన ఆ సైన్సు మాష్టరమ్మని పెళ్ళి చేసుకొని తీసుకొస్తానన్నారు. మన పరువు ప్రతిష్టలకి చెయ్యతగ్గ పనికాదని నేను భరించలేను. కోపమొచ్చి మామూలేగా కొట్టేరు. రాధవచ్చి అడ్డుకొంది. ఛీ పాడు ముండా నువ్వుండబట్టే నాకెంతో వయస్సుందనుకొంటున్నారు అంతా. నీళని విరగడైనా బాగుండును.' అన్నారు. ఆయన మాటలు నీవెరగవా మధూ కోపమొస్తే నోటకెంతవస్తే అంత' అని అతి మామూలుగా చెప్పింది. తినగ తినగ వేము తియ్యనుండు అన్నట్లు పడగా పడగా కష్టాలు అలవాటయిపోతాయేమో, వెంటనే నేను రాధకోసం బయల్దేరాను. అంతటా తిరిగాను. ఆమె స్నేహితులందరి ఇళ్ళకీ వెళ్ళి అడిగాను. ఎవ్వరూ తెలియదన్నారు. కాని ఒక్కమ్మాయి మాత్రం 'బహుశా పార్కులో ప్రసాద్‌తో మాట్లాడుతోందేమోనండీ' అంది. ప్రసాదా? ఎవరతను' అన్నాను దాని స్నేహితుడు

వెంటనే పార్కుకు వెళ్ళాను. చెట్టు క్రింద గడ్డంమీద చెయ్యి పెట్టుకుని కూర్చుని ఉంది.

"ఏమిటది రాధా అన్నాను." బావురుమంది. సముదాయించి తీసుకొచ్చాను. ప్రసాద్ ఎవరో అడుగుదామనుకున్నాను. కాని అది సమయంకాదని ఊరుకొన్నాను.

ఆ రాత్రి పన్నెండు గంటలప్పుడు అక్కయ్యకి జ్వరం వచ్చిందనీ, ఒంటిమీద తెలివిలేదని డాక్టరుని తీసుకువద్దాం పదమని బావ వచ్చాడు. వెళ్ళాను. కాని అప్పటికే ఆమె నల్లమందు వల్ల ఈ ప్రపంచం వదిలేసింది.

* * *

రాధ యిప్పుడెలాఉందో చెప్పటం కష్టం. ఏమన్నా అంటే 'నేను పుట్టినందువల్ల అందరికీ బాధే మామయ్యా' అంటుంది. అంతే, ఇరవై నాలుగుగంటలూ తనగదిలో కూర్చుని కిటికీలోంచి చూడ్డం తప్ప మరో పనిలేదు, బలవంతంచేసి నేను వెళ్ళి తినమంటే తినేది. లేకపోతే అదీ లేదు. బావ ఆ వితంతువునితెచ్చి ఇంట్లోనే ఉంచాడు. ఆవిడ రాధచేతే చాకిరి చేయించుకొనేది.

రాధ పెళ్ళి మాట మా బావ కల్లోకూడా తలచలేదని ఘంటాపథంగా చెప్పగలను. పోనీ ఆ ప్రసాద్‌నే కనుక్కుందామని ఒకరోజు వెళ్ళి కలుసుకున్నాను.

అతను యిలా అన్నాడు "రాధని నాకు చాలా రోజుల నుంచీ తెలుసండీ ఆమె పడుతున్న కష్టాలూ తెలుసు, కానీ ఏం చెయ్యమన్నారు. ఆమె తండ్రి పేరు చెబితే మా వాళ్ళెవరూ నా పెండ్లికి ఒప్పరు. అయినా నేనామె కోసం ఏమైనా చేస్తాను. అయితే రాధ ఎప్పుడూ స్నేహభావంతోనే నాతో మాట్లాడేది కానీ ఈ భావం వ్యక్తం చెయ్యలేదు. సరే మీరు కనుక్కోండి'' అన్నాడు తను. వెంటనే బయల్దేరి రాధ దగ్గరికి వెళ్ళాను. రాధకి అప్పుడే నాలుగు రోజులై జ్వరమొస్తున్నదట. బావ యింట్లోనే ఉన్నాడు.

''ఏం జ్వరం బావా" అన్నాను. "ఏం రోగమో ఏమో, మధ్య మేం చస్తున్నాం. మా దరిద్రానికితోడు దీని రోగమొకటి" అన్నాడు. కన్న తండ్రి ఒక్కగానొక్క కూతురుకి, అదేనా తల్లిలేని పిల్ల గురించి అన్న మాటలవి. ఏం మాట్లాడక వచ్చేశాను. నిన్నటికి నెలయింది రాధ జ్వరం ప్రారంభమయి .ఆమెకి తెలివి మాత్రం తప్పలేదు. లాభం లేదని డాక్టరు చెప్పేడట. నే నెప్పుడో ఆశ వదిలేశాను. అది ఆమె మంచికే కూడా. కొందరు వ్యక్తులకు బతికుంటే సుఖముండదు. ఒకవేళ వాళ్ళున్న కొన్ని అనుభవాల వల్ల ఎదుటివారిని సుఖపెట్టలేరు వాళ్లు. అంచేత రాధ పోతేనే మంచిదనిపించింది.

* * *

సందు మలుపు తిరిగాను. రాధ స్నేహితురాలు కమల వస్తున్నది. "ఏం కమలా ఏం చేస్తున్నాడు మా బావ సంతోషిస్తున్నాడా.?" అన్నాను కోపం పట్టలేక "ఏం చేస్తున్నారో తెలీదుకాని డబ్బు లేదని మాత్రం గోల పెడుతున్నాడు" అంది. నేనామె యిల్లు చేరే సరికి రాధ యింకా మంచం మీదే ఉంది. అంత చిక్కి శల్యమైనా ఆమె చిరునవ్వు మాత్రం అలాగే ఉంది. అప్పుడే ఆమెని కిందకు దించుతున్నారు. తలగడ క్రింద ఏదో

(తరువాయి 28 వ పేజీలో)

ఆడపిల్లల వివాహ సంబంధాలపట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తోంది. ఆడపిల్లల విద్యా ఉద్యోగావకాశాలు పెంచడంద్వారానూ, మాలాటి త్వరగా పెళ్ళిచేసుకోం అనే - కుర్రాళ్ళని హోటలయినా లేని ఊళ్ళలో పడెయ్యడం ద్వారానూ- వొంట దగ్గర్నుంచి జీవితంలో అన్నిటా మీ తోడ్పాటు కావాలి నాకు.

అనంతలక్ష్మి మౌనంగా టీ కలిపి అతనికి గ్లాసు అందించింది.

"ఆడది కావలసినప్పుడల్లా ఆమె ముందు నిస్సహాయుడిలా నటించడం ప్రతి మొగాడికీ అలవాటు. మీ కెవ్వరి సాయం అక్కర్లేదు. నా సాయం అసలే అక్కర్లేదు అంది అనంతలక్ష్మి.

టీ కొద్ది కొద్దిగా తాగుతూ "అది సరి కాదు అనంతలక్ష్మీ: మీరు తోడుంటే నేను ఎంత బాగుపడతానో మీకు మాత్రం తెలీదా ? ఊరికే నన్ను పరీక్షిస్తున్నారుగాని' అన్నాడు స్వరూప్.

"చాల్లెండి ఎక్కువ తాగితే వేడిచేసి నిద్ర పట్టదు ? అంటూ అతని చేతిలోని గ్లాసు లాక్కుంది అనంతలక్ష్మి. తను ఖాళీ చేసింది.

లలితానంద స్వరూప్ మారు మాటాడకుండా మంచం ఎక్కి శాలువా లాక్కుని పడుకున్నాడు.

అనంతలక్ష్మి కుంపటీ గిన్నెలూ వొంటింట్లో పడేసి వొచ్చింది.

వెన్నెట్లో హాయిగా నిద్రపోతున్న స్వరూప్ మొహం ఎంత అందంగా ప్రశాంతంగా ఉంది !

"అప్పుడే ఇంత గాఢ నిద్ర !

జాలిగా అతని పక్కన కూర్చుని గుండెలు నెమ్మదిగా రాయసాగింది అనంతలక్ష్మి.

ఇంక స్వరూప్ దగ్గడు, దగ్గకూడదు. ఆ మాట కొస్తే గట్టిగా తుమ్మకూడదు!

"దీనమ్మ కడుపుమాడ ! దారిలో ఈ సైకిలేవిఁటే అడ్డుగా ? సావిట్లో పెద్దగా అమ్మమ్మ గొంతు.

అనంతలక్ష్మి పరిగెట్టింది.

"దీంతగవెయ్యా ! గుండెల మీదే పడింది తియ్యవే తల్లీ."

అనంతలక్ష్మి నవ్వుతూ హేండిలూ సీటూ పట్టుకుని సైకిలుని ఎత్తుతూ "సైకిలా నల్లపూసా ? కాస్త చూసుకు రారూ అమ్మమ్మా ? పోన్లే ఇవాళ నుంచీ నీ గుండెలమీది పెద్ద బరువొహటి దిగిపోయింది...." అంది.

---

## గాంధీజీ పొదుపు విధానాలు

( 15 వ పేజీ తరవాయి )

పెద్దమనిషి గ్లాసులో నీరు క్రింద పారబోశాడు. అది చూచి గాంధీజీ మిగుల చింతించారు. గ్లాసెడు నీళ్ల క్రింద ఒలకబోసి వృధా కావించారు ! ఆ నీరు త్రాగుటకు పనికిరాని మాట వాస్తవమే అయినా, ఆ నీటితో తన తలమీది తువ్వాలు తడుపుకొనుటకు వీలయ్యేది.

భారతదేశం మిక్కిలి పెద్దదేశమని గాంధీజీకి బాగా తెలుసు. అందుచేత ఆయన తన దేశస్థులంతా ఒక పాఠం నేర్చుకోవాలని అభిప్రాయపడ్డారు. అది యేమనగా "ఒక ముద్ద అన్నముగాని, ఒక చుక్క నీరు గాని వృధాచేయకూడదు.

(అంగ్లానువాదం)

---

## అగమ్యం

(20 వ పేజీ తరువాయి)

కాగితం ఉంది. తీసి చూసేను. "మామయ్యా, కొందరి జీవితాలు వడ్డించిన విస్తరిలా ఉంటే, మరి కొందరివి గాలికి కొట్టుకుపోయే ఎంగిలాకులా ఉంటాయి నా జీవితం ఈ కోవకు చెందినది. తల్లి లేదు. తండ్రి ఉన్నా లేనికిందే లెక్క జీవింలో గమ్యం అంతకన్నా లేదు. నా జీవితంలో ఆదరించింది నువ్వే. నీ కెప్పుడూ ఋణపడే ఉంటాను. ఈ ఉత్తరం ఇప్పుడు రాసినా తలకింద పెట్టుకుంటున్నా నా అంతం దగ్గరే ఉందని నాకు తెలుసు. ఇది నీకు చేరుతే అంతే చాలు. రాధ" నా కన్నీటిబొట్లు రాధ అగమ్య జీవితానికి తార్కాణంగా నిల్చేయి.

---

## అసలు ఏం జరిగింది

(14 వ పేజీ తరువాయి)

పాపం రావు ఎంత బాధపడిపోతున్నాడో చూడవే రంగమ్మ అక్కయ్యా. ఉదయం సాయంత్రం వంట చేసుకొని ఆఫీసుకు వెళ్ళడం పాపం." అంటూ మొదలు పెట్టింది రామమ్మగారు నీలాటి రేవు వద్ద.

ఎంత గడ్డుకాలం కాకపోతే అప్పుడే 4 నెలలు అయింది, దాని అకరు పికరూ లేదు. ఇంతవరకు అంటూ చెప్పుకు పోతోంది రామమ్మగారు.

ఇంతలోకి వారిదృష్టి అటువస్తున్న బండిమీద పడింది. వెంటనే అందులో ఉన్న స్త్రీ లీలే అని ఇట్టే పోల్చేశారు. అరే లీల మరల తిరిగి వచ్చేసింది అంటే


యోగాశ్రమము

వాల్తేరు

డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు, చికిత్స చేయబడును. కుష్టు బొల్లి, క్షయ పిచ్చి వ్యాధిగ్రస్తులు, సంతానము లేనివారు నపుంసకులు జీవితానందము కొరకు శ్రీ యోగిగారితో సంప్రదించుడు

వివరములు కోరువారు 12 అణాలు పంపిన ఆశ్రమ నివేదిక పంపబడును.